# అప్రతిభావన



రచన: శ్రీ అడపా రామకృష్ణ శ్రీ.

అప్పుడే చీకటి తెరలన్నీ తొలగిపోతూ అరుణోదయపు కాంతులు విరజిమ్ముతున్నాయి. పుష్పాలన్నీ వికసిస్తూ సువాసనలు గుబాళిస్తున్నాయి.

ఆకాశమంతా నిర్మలంగా శోభిస్తుంది.

భాస్కరం పక్కనుండి లేవలేక ముసుగు వేసుకొని గురకలు పెడుతున్నాడు.

బయట స్కూటరాగిన చప్పుడైంది. భాస్కరం నీరసంగా కళ్ళు తెరిచాడు.

శ్రీగిరి. గదిలో ప్రవేశిస్తూ ఉత్సాహంగా భాస్కరం లేరా! యింకా మగత నిద్రేనా ... అరే! అలా వున్నావేం! ఫీవరా?...ఎప్పట్నించి. ప్రశ్నల వర్షం కురిపిస్తుండగానే భాస్కరం మంచంమీదినుండి లేస్తూ- ఏమి లేదురా! బ్రదర్! బాగానేవుంది. కూర్చో- నీరసంగా అంటూ ఒక ప్రక్కకు ఒదిగి కూర్చున్నాడు భాస్కర్.

శ్రీగిరి చకితులపడ్తూ భాస్కరంలో విషాద ముఖచ్ఛాయలు పరీక్షిస్తూ-భాస్కర్! ఎందుకలా దిగులుగా వున్నావు. ఏమైనా పోగొట్టుకున్నావా? లేక ఎవరేమైనా అన్నారా. భుజంమీద తట్టుతూ అడిగాడు.

భాస్కరం తన ముఖాన్ని క్రిందకు వంచుతూ బాధగా - నాదగ్గరేముంది బ్రదర్ పోవటానికి - విచారంతో పలికాడు.

శ్రీగిరి అంతటితో ఉండలేక - భాస్కర్ నీవు మనస్సులో ఏదో బాధపడుతున్నావు నీవు చెప్పకపోయినా నీ నేత్రాలలో నీలి నీడలు గోచరిస్తున్నాయి.

వాటినే యడిగి తెలుసుకో - వ్యంగ్యంగా అన్నాడు భాస్కర్.

శ్రీగిరి చిరు కోపంతో - వాటికి స్వరూపం లేదు. వాటినడిగి తెలుసుకొనే శక్తి నాకు లేదు, ఎందుకీ ఊకదంపుగాని - చెప్పు ఈ మనోవేదనకు కారణం.

భాస్కర్ నెమ్మదిగా శ్రీగిరి ముఖంలోకి చూస్తూ- శ్రీగిరీ! ఆశలు తిని బ్రతుకుతున్న నన్ను యింకా యెందుకిలా వేదిస్తున్నావు. రెండు రోజులనుండి జీవచ్ఛవంలా పడియున్నాను. నాలో మానవత్వం మసిగా మారిపోయింది. నీకు తెలియకుండా ఓ ఘోరమైన తప్పు చేసి జీవితంలో పెద్ద దెబ్బ తగిలించుకున్నాను. మనుష్యుల మమకారాలు నన్ను వికారంచేశాయి. అందుకే తిమిరాంధకారంలో కొట్టుమిట్టాడుతూ వ్యధచెందుతున్నాను.

నాకీ జీవితంపై ఆశ సన్నగిల్లింది. గాద్గదికమైన కంఠస్వరంతో విలపిస్తూ దిండులో ముఖం దాచుకున్నాడు.

భాస్కరంయొక్క మానసిక క్షోభను శ్రీగిరి అర్థం చేసుకున్నాడు. భాస్కరాన్ని మళ్ళీ మామూలు మనిషిగా తీర్చిదిద్దాలని సంకల్పించాడు.

అసలు భాస్కరం ఎందుకిలా మారిపోయాడు. వీని హృదయం ఏదో పెద్ద దుస్సంఘటనకు గురియైనట్టుంది. కాకపోతే జీవితాన్ని ఎందుకిలా నాశనం చేసుకొంటాడు. ఎవరైనా చేజేతులారా జీవితాన్ని యింత నరకప్రాయం చేసుకొంటారా, అవిధంగా చేసుకొన్నాడంటే ఏదో బలవత్తరమైన కారణం ఉండి ఉండాలి.

శ్రీగిరి భాస్కరానికి మరింత చేరువగా పోతూ___

భాస్కర్ సాఫల్యం సిద్ధించక పోయినంత మాత్రాన యింత బాధకు గురికావాలా! ఏదో మానసిక బలహీనతవల్ల నీవు నీ విచక్షణాజ్ఞానాన్ని కోల్పోతున్నావు. దీని వెనుకేదో కారణముండాలి. కాకపోతే అకారణంగా ఎందుకిలా శోకిస్తావు - యిప్పటికన్నా చెప్పు భాస్కర్ - వేదించసాగాడు శ్రీగిరి.

పెల్లుబికిన దుఃఖాన్ని ఆపుకోలేక శూన్యమై, వికలమైన మనస్సుతో వెక్కి వెక్కి ఏడ్వసాగాడు భాస్కర్.

శ్రీ గిరి పట్టుదల. ఆత్మీయత ఆప్యాయతను చూచి భాస్కర్‌లో నిబిడీకృతమైన ఆవేశాన్ని అణచుకుంటూ మెల్లగా అన్నాడు.

గిరీ, నీవు మాటలను అర్థం చేసుకుంటావు కాని ఆ మాటల వెనుకనున్న మనస్సును అర్థం చేసుకొని పరిణామం ఊహించు అంటూ చెప్పసాగాడు.

× × ×

భువనేశ్వరంలో నేను క్లర్కుగా పనిచేసే రోజులవి.

మా ఆఫీసులో అందమైన, రేణుక అనే అమ్మాయి వుండేది.

ఆమె ముఖవర్చస్సు తీర్చి దిద్దినట్లుండేది. కోలమొహం గుండ్రని నేత్రాలు. వక్రంగా తిరిగిన ఆ కనుబొమ్మలు, విరబూసిన అధరులు, ఆమె బ్యూటీ చెప్పటానికి వర్ణాతీతం.

ప్రతీ రోజూ మా ఆఫీసరు ఆమెని ఒకసారి చూచి పలుకరించనిదే పనిలోనికి ప్రవేశించడు.

ఒకరోజు అకస్మికంగా ఆమెకు నాకూ పరిచయ మేర్పండి. ప్రతిరోజూ ఆమె నావైపు చూస్తూ ఓ చిరునవ్వు నవ్వేది.

ఆ నవ్వులలో ఎంత అందం వుంది. ఎంత ఆనంద ముందను కొన్నావు. ఆ నవ్వులలో ఎన్ని నాట్యాలు, ఎన్ని ఆశాలతలు పెనవేసుకొని యుంటాయో చెప్పలేను. ఆ చిన్న మందహాసంతో ఎవ్వరైనా తబ్బిబ్బులు కావలసిందే! ఆ మృదు మధురమైన నవ్వుకోసం. ఆ చూపుకోసం, ఎంతో మంది పగటికలలు కంటారు.

కొన్ని దినాలకు మా పరిచయం ప్రేమ రూపం ధరించిది.

రోజూ సాయం సమయంలో యిద్దరం పూరీ బీచ్‌లో కలుసుకొనే వాళ్ళం. చిలిపి చిలిపి మాటలతో చెట్టా పట్టా లేసుకొనే వాళ్ళం. మా ప్రణయం పరిణయంగా దారితీసింది.

అకస్మికంగా ఓరోజు ఆమె బీచ్‌కు రాలేదు, ఆఫీసుకు రాలేదు.

అలా నాలుగురోజులు వేచి కాచియున్నాను. ఆమె జాడ కనపడలేదు. అప్పట్లో నా బాధ, ఆతృత వేదన ఆ భగవంతునికి తప్ప ఎవ్వరికీ తెలియదు. మరి యిక ఆమె కన్పించక పోయేసరికి ఆ సముద్రంలోనే డి చావాలనిపించింది. కొంచెం నిరీక్షించాను.

ఆమె రాకపోవటానికి కారణ మేమయ్యుండునని తీవ్రంగా ఆలోచించాను.

ఆమెకు శరీరంలో సుస్తీగాని చేసిందేమో నను కున్నాను లేకపోతే వాళ్ళ ఆర్థిక పరిస్థితులు దెబ్బ తిన్నాయేమో నని విచారించాను.

ఆమె నెలాగునైనా కలుసుకోవాలనే పట్టుదలతో ఆమె యింటికి వెళ్ళాను.

ఆమెను చూడగానే నాలోశక్తి నశించి పోయి నట్లైంది. ఆమె ఆకులులేని చెట్టులా మోడు బారి పోయింది. ఆమె ముఖ కవళికలు శోకపూరితమై ఆశలను దహించి వేస్తున్నాయి.

ఆ తొలిచిరు మందహాసం ఇప్పుడామెలో కానరాలేదు. ఆ నల్లని నయనాలు యిప్పుడు మొద్దుబారి బరువుగా పడుతున్నాయి. ఆమెలో ఉత్సాహం ఏకోశానా కనపడలేదు.

కొంత సేపటివరకు మా యిద్దరి మధ్యా మౌనమే తాండవించింది.

నా హృదయం పిండుతున్నట్లుంది. నా కన్నీటి బిందువులు భూమిపైరాలగానే భూమి కంపించి నట్లైంది.

చివరి కామె దుఃఖాశ్రువులతో నిండిన కళ్ళతో__

భాస్కర్! నీవు ఏ ఆశలు ఆశయాలతో పెనవేసుకొని, యే సాఫల్యం కోసమొచ్చావో, అది సిద్ధించే సూచనలు లేవు.

ఎక్కడో భయంకరమైన పిడుగు పడ్డట్లుంది.

నాకు మరో సంబంధం చూచారు మా తండ్రి, ఇప్పటివరకు మాతండ్రి అదుపు ఆజ్ఞలలోనే పెరిగాను మాకు ఆస్తులు అంతస్థులు లేవని మీకు తెలుసు, ఇప్పటివరకు నా చదువు సంధ్యలకోసం మా తండ్రి ఒకరి అదుపులోనుండి వారి ఆస్తిలోనే నన్ను చదివించారని నాకు యిప్పటివరకు తెలియలేదు. తెలుసుకోవాలనుకోలేదు. నా చదువుకు యిబ్బంది కలుగుతుందేమో నని గోప్యంగా దాచియుంచారు మాతండ్రి. ఆ సత్యం అప్పుడే తెలిసుంటే మనకీ పరిచయమే ఏర్పడియుండేది కాదేమో. !

వాళ్ళబ్బాయికి నన్ను కట్టబెడ్తారట - అతడు నామీదనే ఎక్కువ పట్టుదల చూపిస్తున్నాడట. అంతస్థులు గలవారు బలహీనంగా కనిపించే స్త్రీల జీవితాలతో చెలగాటమాడటం సరదా గాబోలు.

అతని తండ్రి ఆ అబ్బాయికి భయపడి మా నాన్న నడిగి పెళ్ళికి నిశ్చయించాడట.

నా యిష్టా యిష్టాలతో ప్రమేయం లేకుండానే వాళ్ళంతా నా మెడలో ఉరిత్రాళ్ళు బిగిస్తున్నారు, వాళ్ళ స్వార్థాలకు నా జీవితాన్ని నరకప్రాయం చేస్తున్నారు. యిక నీ ప్రయత్నాలన్నీ వ్యర్థమే భాస్కర్! ఇకనన్ను వేధించకు, నన్ను మరచి పోవటానికి ప్రయత్నించు, బొంగురు పోయిన గొంతుకతో అంటూ తలుపు చాటుకుపోయింది.

భాస్కర్ శరీరంపై తేళ్ళు జెఱ్ఱులు ప్రాకినట్లైంది. ఒక్కసారి గుండెల్లోకి వేయి శూలాలు గుచ్చినట్లైంది.

ఆశ కొద్ది అనురాగం పొందాలను కొన్నాను. ఎన్నో కలలు కన్నాను. కాని కలలన్నీ కల్లలై కన్నీటి జల్లులుగా మారిపోయాయి.

ఆశలన్నీ అభూతకల్పనలైనాయి. అభిమానం దెబ్బతిన్నాది.

హృదయంలో నిర్లిప్తమైన బాధను పైకి కనబడనీయక మెల్లగా అన్నాడు.

రేణుకా! యింతేనా నీ యెదలో యిమిడియున్న అనురాగం. నాయందు నీకు ప్రేమే యున్నట్లైతే నా కోసం నీవు జీవించి యున్నట్లైతే నా సమక్షంలో నీ కెల్లప్పుడూ స్థానముంటుంది. నాతో నిలచి మనకున్న అడ్డు ఆటంకాలను ఎదిరిద్దాం. స్త్రీ తన జీవితాన్ని నల్గురి ప్రోద్బలంతో సంఘపు కట్టు-పాట్లకు లొంగిపోయి నాశన మవటానికి నాకేమాత్రం యిష్టంలేదు. అంటూ ఆమె మాటలను తీవ్రం ఖండించాడు.

ఆమె తృణప్రాయంగా—

పిచ్చి భాస్కర్! నీ సాంప్రదాయానికి నీవు అడ్డుగోడగా నిలబడ గలవేమోగాని సంఘపు సంస్కారాన్ని. ఉన్నతమైన విలువలను తుడిచి వేయలేవు మన—

ఆమె మాటలు పూర్తికాకుండానే-ఆపు, ఆశబోతు మాటలింకా ఎందుకు.

మనిషికి కావలసింది ఆశతో పొందలేనప్పుడు జీవితమంతా దుఃఖ పూరితమై బాధపడవలని వచ్చినప్పుడు ఈ సంఘపు కట్టుబాట్లకు అర్థంలేదు. సంస్కారానికి తావు అంటూ లేదు.

(6వ పేజీ తరువాయి)

వారు ఆత్మనిర్ణయం చేసుకుంటే అనుదినజీవిత వ్యవహారసరళి సాఫీగా సాగుతుంది. క్రిమినల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ యీ మధ్య పెద్దపెద్దవాళ్ళను పచ్చుకిస్తోంది. ఆదాయపు పన్నును ఎగగొట్టేవాళ్ళు. నల్లడబ్బు దేవతను ఉపాసించేవాళ్ళు అవినీతిపరుల కిందనే జమ వీరికి కూడా కఠినశిక్షను ప్రభుత్వం విధింపక తప్పదు.

త్వరలో ఎన్నికలు వస్తున్నాయి. ప్రజాస్వామ్యంయొక్క భవితవ్యం యీ ఎన్నికలలో తేలుతుంది. ప్రశాంత వాతావరణానికి యే విధంగాను భంగం తీసుకురాకుండా రాజకీయ పక్షాలు వ్యవహరించాలి. నిర్మాణాత్మకమైన సూచనలను, ప్రణాళికలను ప్రజాసామాన్య సమక్షంలో ఉంచి రాజకీయపక్షాలు ఓటర్ల ప్రాపును ఆశించాలి. ఏ పరిస్థితులలోను రాజకీయపక్షాలు దౌర్జన్య పరిస్థితులకు దిగ కూడదు.

బాహ్య, ఆంతరంగిక శత్రువులను ఎదుర్కొడానికి మనమంతా అనుక్షణం సంసిద్ధులం కావాలి. దీపావళి దివ్యకాంతుల వెలుగులో మనమంతా ముందరికి సాగిపోదాం. సోషలిస్టు సామాజిక వ్యవస్థను సుస్థాపితం చేసేవరకుమనం విశ్రమించ కూడదు. 'అసతోమాసద్గమయ - తమసోమా జ్యోతిర్గమయ' అన్నాడు ఉపనిషద్ శ్లోకాన్ని మననంచేసుంటూ మనం ముందుకు వెళ్ళితే చీకటి పటాపంచలయి వెలుగు మనకు అగుపిస్తుంది.

దీపావళి పర్వదినాన మనమంతా 'సర్వేజనా స్సుఖినోభవంతు' అన్న భారతీయ ప్రవచనాన్ని మరొకమారు సంస్మరిద్దాం.

—సంపాదకుడు.

భీకరంగా అరిచాడు.

ఉంది భాస్కర్! దాని కర్థముంది. నీ వన్నట్లుగా ఆ అరాలకు అవకాశం లేకపోతే యిన్ని సామాజిక జీవితాలెలానడుస్తున్నాయి, మనం మంచిగా జీవిస్తూ మన సరిహద్దులను దాటకుండా రక్షించుకోవటమే మన బాధ్యత.

భాస్కర్, ఎందరు అనాథలు ఎన్నెన్ని విషవలయాలల్లో చిక్కుకొని పతనమై పోతున్నారో వాళ్ళల్లో నేనొక రిని- నాకీ జీవితంలో ఆ భగవంతుడు యెనలేని క్షోభ నేతప్ప శాంతిని ప్రసాదించలేదు, ఇకనైనా నాపై నీవు ఏ ఆశా సౌధాలు నిర్మించుకోవటానికి ప్రయత్నించ వద్దు.

రేణూ! గట్టిగా అరుస్తూ తలుపుకేసి తలబాదుకో సాగాడు.

ఈ విషమ పరిస్థితిని చూచి తట్టుకో-లేకపోయింది రేణుక.

భాస్కర్! నేను పాపిష్ఠిదాన్ని భాస్కర్. నీ యెదలో ఆరని చిచ్చురేపాను. నాయెదలో తీరని ఆ వేదనకు గురి యయ్యాను.

చూడు భాస్కర్-కన్నీరు పైటతో తుడుచుకుంటూ మన శ్రేయస్సుకోసం యితరులను బాధకు లోను కానివ్వడం, నిత్యం సమాజంలో కల్లోలం రేపటం నాకేమాత్రం యిష్టంలేదు. కాకపోతే గుడ్డిగా ఈ సంఘపు విషపు కోరలతో నన్ను నలిపివేస్తూ ఖండ ఖండాలుగా చీల్చి వేస్తున్నా, ఓర్పుతో సహనంతో సంచరిస్తాను. సహిస్తాను, ఎందుకో తెల్సా! నీ ఆత్మ శాంతికోసం; మన శ్రేయస్సుకోసం. నిరంతరం నీ హృదయ పీఠికను బద్దలుకొట్టి దుఃఖాశ్రువులతో నింపి నిన్ను నిలువునా దహించి వేసినందుకు నాకా భగవంతుడు తగినటువంటి శిక్ష విధించాడు___

భాస్కర్!___మనుషులు మమతలను పెంచుకొని మనుగడను మనిషి చేసుకుంటున్నారు___భాస్కర్ శోక సముద్రములో పూర్తిగా లీనమైపోయాడు.

రేణుక గద్గదమైన కంఠం మళ్ళీ ప్రారంభించింది.

భాస్కరం-లే నిండు మనస్సుతో శాసిస్తున్నాను. నీవు హాయిగా మరో క్రొత్త ప్రపంచంలోకి ప్రవేశించి జీవితాన్ని స్వర్గధామంగా తీర్చి దిద్దుకో. నీ దుఃఖం నువ్వేతుడుచుకోవాలి మరొకరెవరూ తుడుస్తారనే భ్రమను తొలగించుకో. భవిష్యత్తుకు ప్రాణంపోయి, జీవ వాహినిలో వీర విహారం చేయి___అంతే ఆమె ధోరణి అంతటితో ముగిసింది.

భాస్కర్ నిర్వీణ్ణుడై నిశీదిలోనికి పయనించాడు.

× × ×

అంతే శ్రీ గిరి.

అప్పటినుంచి రేణుక ఆపీసుకు రాలేదు. నాతో ఆ ఆపీసు బల్లలు, గోడలు కూడా దిగులుచెంది కన్నీరు కార్చాయి.

నా హృదిలో పూసిన మమతలు వాలిపోయి, వాడిపోయి, మాసిపోయిన తరువాత ఈ మనస్సుకు శాంతి ఎక్కడ లభిస్తుంది. చెప్పుగిరి!

ఇప్పుడు చెప్పు! జీవచ్ఛవాలకు భవిష్యత్తేమిటి! శ్రీగిరి చేతులు పట్టుకొని విలపించ సాగాడు.

శ్రీ గిరి, తన మిత్రుని బాధలో వ్యథ చెందుతూ- భాస్కర్!

ఇప్పటికైనా తెలిసిందా? ప్రేమగుడ్డిదని. నీలాగునే యెన్ని నిర్భాగ్య జీవులు ప్రేమలో పరవశం పొందాలని భ్రమపడి పతనమై పోతున్నారు. అంతేకాదు, ఈ సమాజంలో నలుగురితో పాటు మనమూ నాట్యం చేయాలి, స్వార్థపరు లుంటారు. కత్తులు కక్షలు ఈర్ష్యలు అసూయలునిండా ప్రబలియుంటాయి, వాటికి సమాధానం చిన్న నిట్టూర్పులే! ఎవరి ఆనందం వారిది. మన స్వార్థం మనకి లేనప్పుడు జీవించటానికి అర్థమేమిటి, అందరిలో వలె మనమూ స్వార్థం కొంతపాలు పంచుకోవాలి.

చూడు-ఆ అమ్మాయి, సంఘం సంస్కారానికి నియమ బద్ధురాలై ప్రేమించిన వ్యక్తినే తృణీకరించింది తన జీవిత పరమావధికోసం ఎదిరించింది.

ఆమె మల్లె నీవు ఎదిరించగలవా?

ఎదిరించలేవు ఎందుకో తెల్సా! నీవూ ఆ స్వార్థాన్ని పంచుకోలేక పోయావు. అదే నీలోవున్న బలహీనత, అప్రతి భావనలతో మనస్సును మరుగు పరచుకొన్నావు. యిప్పటికైనా వ్యవధిమించి పోలేదు. లే! అంటూ ఉత్సాహపరుస్తూ ప్రోత్సహించాడు భాస్కరాన్ని.

భాస్కరానికి ఎక్కడలేని ఆనందం ఒక్కసారి పరవళ్ళు త్రొక్కింది.

గిరీ. నీవు నిజంగా శ్రీ గిరి వనిపించు కొన్నావు, నీలాంటివాడు ఈ సమాజంలో ఒక్కడున్నా చాలు, ఎందరి జీవితాలు వికసిస్తాయి. ఎన్ని భగ్న ప్రేమికులు నిన్ను హర్షిస్తాయి, అవధులులేని ఆనందంతో భాస్కర్ శ్రీ గిరిని తన హృదయానికి గాఢంగా అద్దుకొన్నాడు.